## కొమ్మాలలో ఎమ్మెల్యే దంపతుల పూజలు

నర్సంపేట, నవంబర్ 8: నర్సంపేట ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి పెద్ది సుదర్శన్‌రెడ్డి, జడ్పీ ఫ్లోర్‌లీడర్ పెద్ది స్వప్న దంపతులు బుధవారం కొమ్మాల లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో పూజలు చేశారు. నామినేషన్ వేయడానికి ముందు ఉదయం ఆలయంలో నామినేషన్ పత్రాలను పెట్టి వేదబ్రహ్మణులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే దంపతులను ఆశీర్వదించారు. జడ్పీ వైస్‌చైర్మన్ ఆకుల శ్రీనివాస్, ఎంపీపీ కాట్ల కోమల భద్రయ్య, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సుకినే రాజేశ్వర్‌రావు పాల్గొన్నారు.


పూజలు చేస్తున్న పెద్ది దంపతులు

## బీఆర్ఎస్ పార్టీ ఇన్సూరెన్స్ చెక్కు అందజేత

నర్సంపేట రూరల్, నవంబర్ 8: మండలంలోని భోజ్యానాయక్‌తండాలో బాధిత కుటుంబానికి బీఆర్ఎస్ ఇన్సూరెన్స్ చెక్కును బుధవారం పార్టీ గ్రామ నాయకులు అందజేశారు. తండాలో మే నెలలో పిడుగుపాటుకు బానోత్ సుమన్ మృతిచెందాడు. అతడు గతంలో పార్టీ సభ్యత్వం కలిగి ఉండగా మంజూరైన రూ.2లక్షల బీమా చెక్కును బీఆర్ఎస్ మండల నాయకుడు భూక్య వీరునాయక్, పార్టీ గ్రామ అధ్యక్షుడు అజ్మీరా మేగు, అజ్మీరా రాజు ఆధ్వర్యంలో కుటుంబానికి అందించారు. బీఆర్ఎస్ గ్రామ నాయకులు భూక్య రాంధన్, భూక్య సక్రు, అజ్మీర చక్రు, భూక్య జగ్గు, రమేశ్, రాజు, తిరుపతి, నవీన్, తప్సీ, సురేశ్ ఉన్నారు.

## నెక్కొండలో సీసీఐ కొనుగోలు కేంద్రం ప్రారంభం

నెక్కొండ, నవంబర్ 8: మండల కేంద్రంలోని భవానీ కాటన్ ఇండస్ట్రీస్‌లో బుధవారం సీసీఐ కొనుగోలు కేంద్రాన్ని జిల్లా మార్కెటింగ్ అధికారి పాలకుర్తి ప్రసాదరావు ప్రారంభించారు. పత్తిని విక్రయానికి తీసుకువచ్చే రైతులు ఆధార్, ప్రామాణీకరణ నంబర్, బ్యాంకు ఖాతాతో అనుసంధానం చేసుకోవాలని సూచించారు. సీసీఐ అధికారి పట్టాభిరామయ్య, వ్యాపారులు దొడ్డ విజయ్, నంగునూరి శివయ్య, తాళ్లూరి నర్సింహస్వామి పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం

చెన్నారావుపేట, నవంబర్ 8: మండలంలోని ఉప్పరపల్లికి చెందిన దొనికెల రమేశ్ ఇటీవల గుండెపోటుతో మృతిచెందగా, గ్రామస్తులు, యువకులు రూ.55వేలు విరాళాలు సేకరించి కుటుంబ సభ్యులకు బుధవారం అందించారు. గ్రామ పెద్దలు పులి దేవేందర్, రవికిరణ్, శివకృష్ణ, షరీఫ్, రాజు, కరుణాకర్, సాంబయ్య, రవి, దాతలు పాల్గొన్నారు.

## బిల్యానాయక్‌తండాలో బంగారం, నగదు చోరీ

నల్లబెల్లి, నవంబర్ 8: మండలంలోని బిల్యానాయక్‌తండాలో బుధవారం చోరీ జరిగింది. ఎస్సై నైనాల నగేశ్ కథనం ప్రకారం.. మాలోత్ చరణ్‌సింగ్ తన భార్యతోకలిసి వ్యవసాయ పనులకు వెళ్లాడు. వారి ఇంటి తాళాన్ని గుర్తుతెలియని వ్యక్తులు పగులగొట్టి ఇంట్లోకి ప్రవేశించి బీరువా పగలగొట్టి 10 గ్రాముల బంగారు రింగులు, 2.5గ్రాముల బంగారు మాటీలు, 9 గ్రాముల బంగారు చైన్, 5 గ్రాముల చిన్నపిల్లల రింగులు, 20 గ్రాముల వెండి బ్రాస్‌లెట్, 30 గ్రాముల వెండి మొలతాడు, రూ.4,500 నగదును అపహరించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## 'దళితబంధును నిలిపివేసేందుకు కాంగ్రెస్ కుట్ర'

నల్లబెల్లి, నవంబర్ 8: రాష్ట్రంలో దళితబంధు పథకాన్ని నిలిపివేసేందుకు కాంగ్రెస్ కుట్ర చేస్తోందని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బానోత్ సారంగపాణి అన్నారు. తెలంగాణ దళిత ఫెడరేషన్ ఆధ్వర్యంలో స్థానిక బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దళితుల జీవితాల్లో వెలుగులు నింపడమే ధ్యేయంగా సీఎం కేసీఆర్ దళితబంధు పథకాన్ని ప్రవేశపెట్టారని తెలిపారు. కానీ కాంగ్రెస్ నాయకులు పథకాలను నిలిపివేయాలని ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. మండల ఎన్నికల ఇన్‌చార్జి చెట్టుపెల్లి మురళీధర్‌రావు, పార్టీ మండల మాజీ అధ్యక్షుడు ఊడుగుల ప్రవీణ్‌గౌడ్, మాజీ ఎంపీపీ కక్కెర్ల శ్రీనివాస్‌గౌడ్, దళిత ఫెడరేషన్ డివిజన్ అధ్యక్షుడు దబ్బెట శ్రీనివాస్, అశోక్‌కుమార్, సదానందం, శశికుమార్, పవన్, కోర్నేల్, కోటిలింగాచారి, ప్రభాకర్‌రావు, మోహన్‌రావు, ప్రతాప్‌సింగ్, సాంబరావు పాల్గొన్నారు.

## టాస్క్‌ఫోర్స్ దాడి.. మద్యం స్వాధీనం

నర్సంపేట రూరల్, నవంబర్ 8: టాస్క్‌ఫోర్స్ పోలీసులు బుధవారం రాజపల్లిలోని కిరాణా షాపుపై దాడి చేశారు. సిద్ధ శ్రీనివాస్ కిరాణం షాపులో అక్రమంగా మద్యం అమ్ముతున్నాడు. ఎన్నికల కోడ్ నేపథ్యంలో టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడులు నిర్వహించారు. రూ.7,640 విలువైన మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. కిరాణ షాపు నిర్వాహకుడిపై కేసు నమోదు చేశారు.


నర్సంపేట రూరల్: చంద్రయ్యపల్లిలో గులాబీ కండువాలు కప్పి ఆహ్వానిస్తున్న పెద్ది


నల్లబెల్లి: దస్తగిరిపల్లి గులాబీ కండువా కప్పుతున్న ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే పెద్ది

# గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తా

- కార్యకర్తలను కంటికి రెప్పలా చూసుకుంటా
- పథకాల అమలు చూసే భారీగా చేరికలు
- ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి
- కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లో పలువురి చేరిక

నర్సంపేట రూరల్, నవంబర్ 8: ప్రజలు మరోసారి ఆశీర్వదించి గెలిపిస్తే నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. బుధవారం నర్సంపేట మండలం చంద్రయ్యపల్లికి చెందిన 12మంది, నల్లబెల్లి మండలం దస్తగిరిపల్లికి చెందిన 10 కుటుంబాల నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే గులాబీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్‌తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని, సీఎం కేసీఆర్ హ్యాట్రిక్ విజయం సాధించడం ఖాయమన్నారు. నియోజకవర్గాన్ని ఉద్యమ స్ఫూర్తితో అభివృద్ధి చేశానని, ప్రధానంగా గోదావరి జలాలతో సస్యశ్యామలం చేసినట్లు తెలిపారు. విద్య, వైద్యం, గ్రామాల సుందరీకరించినట్లు పేర్కొన్నారు. అభివృద్ధి చేసిన తనను కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని, కాంగ్రెస్ మోసపూరిత వాగ్దానాలను ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలు, మ్యానిఫెస్టోను చూసి పెద్ద సంఖ్యలో బీఆర్ఎస్‌లో చేరుతున్నారని, కార్యకర్తలను కంటికిరెప్పలా చూసుకుంటానని చెప్పారు. బీఆర్ఎస్‌లో చేరిన వారిలో చంద్రయ్యపల్లికి చెందిన కుక్కమూడి శంకర్, జుంకజు రాజాలు, కోడెపాక రాము, కోడెపాక భాస్కర్, మహేశ్, దస్తగిరిపల్లికి చెందిన కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు పులి రమేశ్‌గౌడ్, గంగరబోయిన శ్రీధర్, ప్రశాంత్, లక్ష్మయ్య, ఎల్లబోయిన కట్టయ్య, బాలు, ఆవునూరి హరీశ్, పుట్టపాక భిక్షపతితోపాటు పలువురు ఉన్నారు. బీఆర్ఎస్ నర్సంపేట మండల అధ్యక్షుడు నామాల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి ఈర్ల నర్సింహరాములు, సర్పంచ్ బరిగెల లావణ్య – కిశోర్‌కుమార్, ఎంపీటీసీ పెద్ది శ్రీనివాస్‌రెడ్డి, పార్టీ గ్రామ అధ్యక్షుడు జర్పుల వీరన్న, పెద్ది తిరుపతిరెడ్డి, భాషబోయిన రాజు, సుంకరి సంతోష్‌రెడ్డి, నాగరాజు, రాజన్న, బీఆర్ఎస్ నల్లబెల్లి మండల మాజీ అధ్యక్షుడు ఊడుగుల ప్రవీణ్‌గౌడ్, రమేశ్ పాల్గొన్నారు.

### గుడిమహేశ్వరం కుటుంబాలు..

నర్సంపేట: దుగ్గొండి మండలం గిర్నిబావిలో బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు కూరతోట సురేశ్ ఆధ్వర్యంలో గుడిమహేశ్వరానికి చెందిన నాలుగు కుటుంబాలు బుధవారం కాంగ్రెస్ పార్టీ నుంచి బీఆర్ఎస్‌లో చేరారు. 4వ వార్డుమెంబర్ బట్టు శ్రీనివాస్, అడుప సాంబయ్య, బట్టు సమ్మయ్య, అడుప లక్ష్మీనారాయణ తదితరులకు పార్టీ బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సుకినే రాజేశ్వర్‌రావు గులాబీ కండువా కప్పి ఆహ్వానించారు. లక్ష్మీపురం సర్పంచ్ పాండవుల సురేశ్, క్లస్టర్ ఇన్‌చార్జి మేరుగు రాంబాబు, పోనకల్ సర్పంచ్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.


నర్సంపేట: గిర్నిబావిలో బీఆర్ఎస్ శ్రేణుల ప్రచారం


నర్సంపేట రూరల్ : గురిజాలలో..


నెక్కొండ: ప్రచారంలో మారం రాము

# చేసిన అభివృద్ధిని చూసి 'పెద్ది'ని గెలిపించాలి

### బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి సుదర్శన్‌రెడ్డి తరఫు ప్రచారంలో నాయకులు

నర్సంపేట, నవంబర్ 8: నియోజకవర్గంలో ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి చేసిన అభివృద్ధిని చూసి ఓటు వేసి గెలిపించాలని వరంగల్ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, ఎంపీపీ కాట్ల కోమల భద్రయ్య, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సుకినే రాజేశ్వర్‌రావు అన్నారు. బుధవారం నర్సంపేటలోని వివిధ వార్డులతోపాటు దుగ్గొండిలో విస్తృత ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి పెద్దిని గెలిపించాలని కోరారు. ఆయన మాట్లాడుతూ నియోజకవర్గాన్ని గత ఎమ్మెల్యేలు పట్టించుకోలేదని, గెలిచిన ఒకే దఫాలో ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఎంతో అభివృద్ధి చేసి చూపించారన్నారు. ఆయనకు డెవలప్‌మెంట్ విజన్ ఉందని చెప్పారు. మళ్లీ తప్పనిసరిగా ఎమ్మెల్యేగా గెలిపించుకోవాలని కోరారు. మార్కెట్ కమిటీ చైర్మన్ పొన్నం మొగిలి, క్లస్టర్ ఇన్‌చార్జిలు కంచరకుంట్ల శ్రీనివాసరెడ్డి, శంకేషి కమలాకర్, రేవూరి సురేందర్‌రెడ్డి, ఊరటి మహిపాల్‌రెడ్డి, వంగేటి అశోక్, పుచ్చకాయల బుచ్చిరెడ్డి, పాండవుల సురేశ్ పాల్గొన్నారు.

### గ్రామాల్లో ఇంటింటా ప్రచారం

నర్సంపేట రూరల్: ఎమ్మెల్యే పెద్ది తరఫున మండలంలోని గురిజాలలో సర్పంచ్ గొడిశాల మమతా సదానందంగౌడ్, ఎంపీటీసీ బండారి శ్రీలతా రమేశ్, ఉప సర్పంచ్ మంచిక హరీశ్, బీఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు అల్లి రవి, క్లస్టర్ ఇన్‌చార్జి మోటూరి రవి, ముగ్దుంపురంలో సర్పంచ్ పెండ్యాల జ్యోతి, బీఆర్ఎస్ బీసీ సెల్ సంఘం మండల అధ్యక్షుడు పెండ్యాల సదానందం, పార్టీ గ్రామ అధ్యక్షుడు చాపర్తి భిక్షపతి, పెండ్యాల ప్రభాకర్, అర్శనపెల్లి వెంకటేశ్వర్లు, మాదన్నపేటలో సర్పంచ్ మొలుగూరి చంద్రమౌళి, ఎంపీటీసీ ఊడ్గుల రాంబాబుగౌడ్, ఉప సర్పంచ్ నర్సయ్య, మాజీ సర్పంచ్ ఆకుతోట కుమారస్వామి, క్లస్టర్ ఇన్‌చార్జి కడారి కుమారస్వామి, వెంకటేశ్వర్లు, మొలుగూరి సురేందర్, రమేశ్, రాజు, నర్సంపేట పట్టణం ద్వారకపేట 7వ వార్డులో కౌన్సిలర్ మినుముల రాజు, క్లస్టర్ బాధ్యులు బైరి తిరుపతిరెడ్డి, సాంబయ్య, రవి, రమేశ్, తిరుపతి, ప్రతాప్, లక్నెపల్లిలో సర్పంచ్ గొడిశాల రాంబాబుగౌడ్, ఎంపీటీసీ ఉల్లేరావు రజిత, మాజీ ఎంపీటీసీ పరాచికపు శ్యాంసుందర్, ఉప సర్పంచ్ పరాచికపు సంతోష్, పార్టీ గ్రామ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పాత్కాల కొమ్మాలు, బారపాక భాస్కర్, గొడిశాల అశోక్, పిండి నరేందర్, దిలీప్ ఇంటింటా ప్రచారం నిర్వహించారు.


ఖానాపురం: అయోధ్యనగర్‌లో ఇంటింటా ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

### అయోధ్యనగర్‌లో..

ఖానాపురం: పెద్ది గెలుపు కోసం బీఆర్ఎస్ నాయకులు అయోధ్యనగర్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.


నర్సంపేట రూరల్ : ముగ్దుంపురంలో కూలీలను ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

సర్పంచ్ అశోక్ మాట్లాడుతూ ఎమ్మెల్యే పెద్ది పెద్ది సుదర్శన్ రెడ్డి ఐదేండ్లలో నియోజకవర్గాన్ని కనీవినీ ఎరుగని విధంగా అభివృద్ధి చేశారని తెలిపారు. అభివృద్ధి చేసే నాయకుడు పెద్దికే మళ్లీ పట్టం కట్టాలని కోరారు. గోనె రాజు, కూస స్వామి, శివరాత్రి గణేశ్, పుప్పాల దేవేందర్ పాల్గొన్నారు.

### నెక్కొండ తండాలో..

నెక్కొండ: నెక్కొండ తండాలో బీఆర్ఎస్ నాయకులు బుధవారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. నెక్కొండ సొసైటీ చైర్మన్ మారం రాము మాట్లాడుతూ బీఆర్ఎస్ పాలనలోనే తండాలన్నీ పంచాయతీలుగా మార్చడంతో అభివృద్ధి చెందాయని తెలిపారు. గిరిజనులంతా బీఆర్ఎస్‌కు ఓటు వేసి ఎమ్మెల్యే పెద్దిని గెలిపించాలని కోరారు. సీనియర్ నాయకులు చల్లా చెన్నకేశవరెడ్డి, సొసైటీ మాజీ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్‌రెడ్డి, ఉప సర్పంచ్ వీరభద్రయ్య, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు ఈదునూరి రమేశ్, తోట సాంబయ్య, గరికపాటి కృష్ణారావు పాల్గొన్నారు.